
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
5★★★
సోమవారం 7 ఏప్రిల్ 2025





తలంబ్రాలు సమర్పిస్తున్న దంపతులు



సిరిసిల్ల వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం..

జగదానందం..

● ఘనంగా సీతారాముల కల్యాణం

సిరిసిల్ల ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): వేదపండితుల మంత్రోచ్చారణలు, మేళ తాళాలు, భక్తుల జయజయ ధ్వానాల మధ్య జగన్నాథుని కల్యాణం నేత్ర పర్వంగా సాగింది. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో వేలాది మంది భక్తుల మధ్య సీతారాముల కళ్యాణంతో రామనామ స్మరణ, శివోహం అంటూ నీరాజనాలు పలికారు. శివపార్వతులు తరలివచ్చారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భక్తుల హృదయాల్లో కొలువైన సుందరచైతన్యరూపుడు శ్రీరాముడు, సీతమ్మకు వివాహాన్ని అన్ని దేవాలయాల్లో నిర్వ హించారు. శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సీతారాములు, రుక్మిణి శ్రీకృష్ణులు, గోదా రంగనాథులు, శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సిరిసిల్లలోని శ్రీమార్కండేయ దేవ స్థానం, శ్రీరామాలయం, వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, శ్రీహరి హరపుత్ర అయ్యప్ప దేవాలయం, జిల్లాలోని అన్ని హనుమాన్ దేవాలయాలు, ఇల్లంతకుంట, కోనరావుపేట, చందుర్తి, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, గంభీరావుపేట హనుమాన్, శివాలయాల్లో కన్నుల పండువగా సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఆలయాల ముందు స్వాగత దారాలు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదానాలలు నిర్వహించారు. వైభవంగా రాములవారి రథోత్సవాలు నిర్వహించారు.



సిరిసిల్ల మార్కండేయ ఆలయంలో..



వేములవాడలో సీతారాముల కల్యాణాన్ని తిలికిస్తున్న భక్తజనం

స్వామివారికి తలంబ్రాలు తీసుకువచ్చిన హిజ్రా

కమనీయం.. రామయ్య కల్యాణం..

● రాజన్న సన్నిధిలో రామయ్య కల్యాణ ఘట్టం

● కనులారా వీక్షించి పులకించిన భక్తజనం ● పట్టువస్త్రాలను సమర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

లోకాభిరాముని కల్యాణ మహోత్సవాన్ని తిలకేందుకు వేములవాడకు భక్తజనం పోటెత్తారు. రాజన్న ఆలయంలో శ్రీరామ నవ రాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం రాజరాజేశ్వరస్వామి వారితో పాటుగా సీతారామచంద్రస్వామి, అనంతపద్మనాభస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారామచంద్ర స్వామివార్ల కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా జరిపించారు. రాజన్న సన్నిధిలో రామయ్య కల్యాణాన్ని కనులారా వీక్షించిన భక్తులు అనిర్వచనీయమైన భక్తిపారవశ్యంతో పులకించిపోయారు. కల్యాణానికి హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్-వనజ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

- వేములవాడ కల్చరల్ (ఆంధ్రజ్యోతి)



స్వామివారిని దర్శించుకుంటున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్-వనజ దంపతులు

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యవర్గం

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కరివేద మైపాల్‌రెడ్డి ప్రకటించారు. జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా బారాజు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గోనె సత్యం, కోశాధికారిగా దొంత శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలుగా అశాని ప్రశాంతి, మహిళా ప్రధానకార్యదర్శిగా రిజ్వానా బేగం, ఉపాధ్యక్షులుగా తిప్పారం సురేందర్, గురుకుల శ్రీనివాస్, కార్యదర్శులుగా సూరం మల్లారెడ్డి, చల్ల అరవింద్, కార్యవర్గ సభ్యులుగా టీ శ్యాం, రూప, ఎస్ రాజేష్, మానస వీణలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

బీసీ రిజర్వేషన్ల బిల్లుపై రాజకీయాలు సరికాదు..

ముస్తాబాద్ (గంభీరావుపేట), ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్ల బిల్లుపై రాజకీయాలు సరికాదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ ప్రధాన కార్యదర్శి శీలం స్వామి వెల్లడించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో శీలం స్వామి మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన వెంటనే గవర్నర్ ఆమోదించి, రాష్ట్ర ప్రభుత్వం జీవో కూడ విడుదల చేయాలన్నారు. ఆ వెంటనే సమగ్ర నివేదిక కేంద్రానికి పంపాల్సి ఉంటుందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ పక్రియ చేయకుండానే ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కొందరు ఎమ్మెల్యేలు కార్యక్రమం చేపట్టి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టాలనడం విస్మయం కలుగుతోందన్నారు. గవర్నర్ ఆమోదం పొందని బీసీ బిల్లు పార్లమెంటు సమావేశాల్లో ఎలా ఆమోదం పొందుతుందని ప్రశ్నించారు. ఇదంతా తెలంగాణ బీసీలను మోసం చేసే కుట్రలో బాగమేనని, వచ్చే ఎన్నికల్లో బీసీల ఓట్లను దండుకునే ఎత్తుగడ మాత్రమే అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు అమలు చేయడంలో భిన్నాభిప్రాయాలు ఉన్నందున సీఎం రేవంత్‌రెడ్డి బీసీ సంఘాల నాయకులతో, న్యాయనిపుణులతో చర్చించి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లును కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్నట్లు కాకుండా ఆ పక్రియ పూర్తిగాజరిగే విధంగా చూడాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘ నాయకులు నర్సింలు, విశ్వనాథం, అనిల్, సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

చలి వేంద్రం ప్రారంభం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లబొప్పాపూర్‌లో చెలిమి వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సభ్యులు ఆదివారం ప్రారంభించారు. సభ్యులు యశ్‌పాల్, వీరాచారి, సంపత్‌కుమార్, లక్ష్మణాచారి, సంతోష్, రాజు, నర్సయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షను జయప్రదం చేయండి..

- సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్



సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న మూషం రమేష్

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్లలో సోమవారం చేపట్టిన 24గంటల నేతన్న దీక్షను జయప్రదం చేయాలని సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేష్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణలు కోరారు. సిరిసిల్లలో మరమగ్గాలతోపాటు అనుబంధరంగాల కార్మికు కూలి నిర్ణయించి, సమస్యలను పరిష్కరించాలంటూ సీఐటీయూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మె శిబిరం వద్ద జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిరిసిల్లలో కార్మికులు నిరవధిక సమ్మెచేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యహరిస్తోందన్నారు. కార్మికులంటే అంత చులకని అన్ని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యాజమానులు, అధికారులతో చర్చలు జరిపించి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సోమవారం 24 గంటల పాటు నేతన్నల దీక్షను చేపట్టనున్నామని, కార్మికులు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిరిమల్లె సత్యం, కుమ్మరికుంట కిషన్, నక్కు దేవదాస్, సబ్బని చంద్రకాంత్, గుండు రమేష్, ఎలిగేటి శ్రీనివాస్, మచ్చ వేణు, ఎక్కల్ దేవి జగదీష్, బొట్ల వెంకటేశం, ఐరన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ లబ్ధి చేకూరే పథకాలు

గంభీరావుపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి లాభం చేకుర్చే విధంగా పథకాలు అమలు అవుతున్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి వర్శ హన్మండ్లు అన్నారు. గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామంలో హైమాస్ట్ లైట్లను ఆయన ప్రారంబించిన అనంతరం మాట్లాడారు. గత ప్రభుత్వం మాయ మాటలతో పదేళ్ల కాలయాపన చేసిందని, కొత్త రేషన్ కార్డుల జారీలో నిర్లక్ష్యం చేసిందన్నారు. బీఆర్‌ఎస్ నేతలు తమసొంత గ్రామానికి అభివృద్ధికి నిధులు ఇస్తామని, రాష్ట్ర స్థాయిలో పదవి ఇస్తామని మాటిచ్చి మోసం చేశారన్నారు. గత ప్రభుత్వం హయంలో పనులు గాక ప్రజలతో ఏదో ఒకటి బొంకే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు అలా కాదని కేకే మహేందర్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.మాజీ సర్పంచ్ కత్తుల బాబు,మాజీ ఉపసర్పంచ్ ఆకారం కాశీ, ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మణ్‌రావు, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బందెల రాజు, శ్రీనివాస్ గౌడ్, కార్తీక్, కాశాగౌడ్, స్వామి, నర్సింలు, భగవంతరావు, స్టీఫెన్, మోహన్‌రావు, సతీష్, వెంకట్రావ్, దేవరాజు, అజయ్, నికేష్ ఉన్నారు.

ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్



మాట్లాడుతున్న నాగుల సత్యనారాయణగౌడ్

గంభీరావుపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మల్లారెడ్డిపేట శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్ పేర్కొన్నారు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటలో ఆంజనేయ స్వామిని ఆదివారం సత్యనారాయణగౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కమలాకర్‌శర్మ, అజయ్‌శర్మ వీరికి వేదోక్త ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. నాగుల సత్యనారాయణగౌడ్ తక్షణ సహాయంలో బాగంగా ఆలయ అభివృద్ధికి 51వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ మల్లారెడ్డిపేట అంజన్న ఆలయం గత పాలకుల వల్ల నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం ఆలయ కమిటీ తరఫున జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్‌ను, తెలంగాణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సుధాకర్‌శర్మను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సుధాకర్‌శర్మ, ఏఎంసీ వైస్‌చైర్మన్ అంజిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మణిదీప్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్‌రెడ్డితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

వృద్ధుల ఆశ్రమంలో ఖాళీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

సిరిసిల్ల కలెక్టరేట్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : తంగళ్లపల్లి మండలంలోని మండెపల్లి వృద్ధుల ఆశ్రమంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఆదివారం ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారు. కలెక్టరేట్‌లో ఆదివారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వయంగా ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారు. మండెపల్లి వృద్ధుల ఆశ్రమంలో ఖాళీగా ఉన్న నాలుగు పోస్టుల భర్తీ కోసం గత సంవత్సరం డిసెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం డిసెంబర్ 7 నుంచి 13 వరకు ఇందుకోసం దరఖాస్తులను స్వీకరించారు. జనవరిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రావడంతో అప్పుడు నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలను నిలిపివేశారు. ఆదివారం ఆ పోస్టులకు ఎంపికైన 23మంది అభ్యర్థులకు కలెక్టర్ ఇంట్వర్వ్యూలను నిర్వహించి, వారిలో నలుగురిని ఎంపిక చేశారు. ఇంటర్వ్యలల్లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి
- ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు



సిరిసిల్లలో బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు గోపి

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాషాయ జెండాను ఎగురవేసేందుక ప్రతిఒక్కరు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కోరారు. సిరిసిల్ల పట్టణంలోని రగుడు జంక్షన్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ఆదివారం గోపి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ స్థాపన దివస్ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోపి జెండాను ఎగురవేశారు. అనందరం జిల్లా అసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపీ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6న దివం గత మాజీ ప్రధాని భారత రత్న అటల్ బీహారీ వాజ్‌పేయ్, ఎల్‌కే అద్వానీల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీని ప్రారంభించారన్నారు. ప్రస్తుతం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్టీ ముందుకు పోవడంతో పాటు రెండుసార్లు కేంద్రంలో అధికారంలో కొనసాగుతుందన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో మరోసారి బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు ప్రజలల్లో చైతన్యం తీసుకవచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. అలాగే సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్‌లో పార్లమెంటరీ కో-కన్వీనర్ అడెపు రవీందర్, శివనగర్‌లో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, టీఆర్‌నగర్‌లో తవుటం రాజలింగం, కార్గిల్‌లేక్ వద్ద ఎస్టీ మోర్చా అధ్యక్షులు మొగిలి రాజులు బీజేపీ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మ్యాన రాంప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, ఎస్సీ మోర్చా చంటి మహేష్, ఎస్టీ మోర్చా కోనేటి సాయిలు, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కారెడ్ల మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే హరీష, జిల్లా మాజీ అధ్యక్షురాలు బర్కం వెంకటలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు వేముల వైశాలి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మంథనిరూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భట్టుపల్లి సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గడి రవి (45) అనే వ్యక్తి మృతి చెందాడు. మంథని పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన గడి రవి, ఎరుకలగూడెంకు చెందిన మాసినేని శేఖర్‌లు మండలంలోని వెంకటాపూర్ వెళ్ళి తిరిగి బైక్ పై మంథనికి వస్తుండగా ఎదరుగా వస్తున్న కారు ఢీ కొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వీరిని మంథని ప్రభుత్వ ఆసుపత్రికి అనంతరం కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో రవి మృతిచెందాడు. మృతిచెందిన రవికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

మంథనిరూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన దుర్కి కొమురయ్య (45) అనేవ్యక్తి శనివారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న కొమురయ్యకు రెండేళ్ళుగా ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో మద్యానికి బానిసయ్యాడు. శనివారం మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్యతో గొడవ పడడంతో భార్య ఇంటి నుంచి వెళ్ళిపోయింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం మత్తులో కొమురయ్య ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాత్రి 10గంటల సమయంలో ఇంటికి వచ్చిన భార్య చూడగా కొమురయ్య ఆత్మహత్య చేసుకొని ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి అన్న ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికెన్ వ్యర్థాలతో కాసుల పంట



- కార్పొరేషన్ ఆదాయం అధికారుల జేబుల్లోకే...
- డిస్పోజల్ పేరిట గతంలో సేకరణకు అనుమతి...
- కరీంనగర్‌లో యేటా రూ.20లక్షల ఆదాయం... రామగుండంలో రూ.90వేలే...
- వ్యర్థాలు సేకరణపై కార్పొరేషన్ అజమాయిషీ లేదు...
- రేటు ఎక్కువ పెడతామంటూ కార్పొరేషన్ చుట్టూ తిరుగుతున్న వ్యాపారులు...

కోల్‌సిటీ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): చికెన్ వ్యర్థాలు ఒకప్పుడు మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు భారంగా మారేది... ఇప్పుడు అదే ఆదాయ వనరుగా మారింది. చేపల చెరువుల అభివృద్ధి తరువాత చికెన్ వ్యర్థాలతో ఆక్వా ఫీడింగ్ తయారీ పరిశ్రమలు వెలిశాయి. దీంతో ఈ వ్యర్థాలను మున్సిపాలిటీల నుంచి కొనుగోలు చేసే పరిస్థితులు వచ్చాయి. ఐదేళ్లుగా మున్సిపాలిటీల్లో చికెన్ వ్యర్థాలకు భారీ డిమాండ్ ఉంది. ఆక్వా పరిశ్రమలు, చికెన్ వ్యర్థాలతో నూనెలు తయారు చేసే పరిశ్రమలకు సంబంధించిన ఏజెన్సీలు టెండర్లను దక్కించుకునేందుకు పోటీ పడుతున్నాయి. కొన్ని మున్సిపాలిటీల్లో అధికారులను మచ్చిక చేసుకుని దొడ్డిదారిన ఆర్డర్లు పొంది మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు రావాల్సిన ఆదాయానికి గండికొడుతున్నాయి. రామగుండం నగరపాలక సంస్థలోనూ ఇదే తంతు కొనసాగుతోంది. యేటా రూ.20లక్షల నుంచి రూ.25లక్షల ఆదాయం రావాల్సి ఉండగా కేవలం రూ.90వేలతోనే సరిపెట్టారు. రామగుండం నగరపాలక సంస్థ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్ నియమావళి పాటించకుండా ఒక ఏజెన్సీకి సేకరణ బాధ్యతలు అప్పగించింది. తరువాత ఆ ఏజెన్సీ నిబంధనలు పాటిస్తుందా లేదా అనే అజమాయిషీ చేసే పరిస్థితి కూడా లేదు. రామగుండం నగరపాలక సంస్థలో 250లకు పైగా చికెన్ సెంటర్లు ఉంటాయి.



రోజు టన్నుల కొద్ది వ్యర్థాలు చికెన్ సెంటర్లలో పోగవుతాయి. బుధ, ఆదివారాల్లో ఈ వ్యర్థాలు రెట్టింపు స్థాయిలో ఉంటాయి. వీటిని గుర్తింపు పొందిన ఆక్వా ఫీడింగ్ తయారీ పరిశ్రమలకు సరఫరా చేసే ఏజెన్సీలకు మాత్రమే వేస్టేజ్ తరలింపు పనులు అప్పగించాల్సి ఉంటుంది. ఇందుకు మున్సిపాలిటీలకు వేస్టేజ్ బరువును బట్టి ఫీజు చెల్లిస్తారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను అనుసరించి ఈ సేకరణ జరుపాల్సి ఉంటుంది. చిన్న మున్సిపాలిటీల్లో అయితే ఏజెన్సీలను పిలవడం, పెద్ద మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలోనైతే ఇంజనీరింగ్ విభాగం నుంచి టెండర్లను పిలుస్తారు. కానీ రామగుండంలో మాత్రం ఈ నిబంధనలు ఎక్కడా పాటించలేదు. ఏకంగా ఒక ఏజెన్సీకి వ్యర్థాల డిస్పోజల్‌కు ఆర్డర్ ఇచ్చారు. అది కూడా శానిటేషన్ విభాగం నుంచి ఆర్డర్ తయారు చేశారు. చికెన్ వ్యర్థాలను డిస్పోజల్ చేసేందుకు ఒప్పుకుందని, అందుకు గాను కార్పొరేషన్ పరిధిలోని 139షాపుల నుంచి 2023-2025 ఆర్థిక సంవత్సరాలకు గాను ఒక్కో షాపునకు రూ.1400 చెల్లిస్తుందని ఆర్డర్‌లో పేర్కొన్నారు.

కరీంనగర్‌లో యేటా రూ.20లక్షలు...

చికెన్ వ్యర్థాలకు మార్కెట్‌లో భారీ డిమాండ్ ఉంది. చికెన్ వ్యర్థాలతో ఆక్వా ఫీడింగ్ తయారు చేసే కంపెనీలు గ్రామీణ స్థాయి నుంచి ఏజెన్సీలను పెట్టి సేకరణ చేస్తున్నాయి. చికెన్ షాపుల నిర్వాహకులకు, స్థానిక సంస్థలకు ఫీజులు కూడా చెల్లిస్తున్నారు. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి అయితే రోజు పెద్ద ఎత్తున వ్యర్థాల సేకరణకు అవకాశం ఉండడంతో పలు పరిశ్రమలు పోటీ పడుతున్నాయి. దీంతో ఏజెన్సీలు మున్సిపాలిటీలపై ఒత్తిడి తేవడంతో టెండర్లు పెట్టారు. కరీంనగర్‌లో యేటా రూ.20లక్షల ఆదాయం సమకూరుతుంది. రామగుండం నుంచి ఇంకా పెద్ద ఎత్తున వ్యర్థాలు తరలిస్తున్నట్టు తెలుస్తున్నది. రామగుండానికి కూడా ఈ ఆదాయం ఏటా రూ.25లక్షలు దాటే అవకాశం ఉంది. కానీ కొందరు అధికారులు భారీగా గండి కొట్టారు.

చికెన్ వ్యర్థాలను తరలించేవారెవరు...

రామగుండం నుంచి గతంలో చికెన్ వ్యర్థాల తరలింపును ఒక ఏజెన్సీకి అప్పగించారు. అది కూడా నిబంధనలకు విరుద్ధంగా జరిగింది. ఆ ఏజెన్సీకి ఇచ్చిన గడువు కూడా ముగిసిందని యంత్రాంగం పేర్కొంటున్నది. కానీ రామగుండంలో మాత్రం రోజు వెలువడుతున్న వ్యర్థాలు తీసుకెళుతూనే ఉన్నారు. నగరపాలక సంస్థ మాత్రం దీనిపై స్పందించడం లేదు.

వ్యర్థాల తరలింపుపై అజమాయిషీనే లేదు...

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో చికెన్ వ్యర్థాలను సేకరించే విషయంలో నగరపాలక సంస్థ అజమాయిషీ చేయాల్సి ఉంటుంది. తరలింపు ఏజెన్సీల నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు, రోజు ఎంత సేకరిస్తున్నారు, దారి మళ్లిస్తున్నారా అనే విషయాలపై పరిశీలించాల్సి ఉంటుంది. రోజు సేకరించిన వ్యర్థాలకు సంబంధించి రికార్డు తయారు చేసి కాలుష్యనియంత్రణ మండలికి పంపాల్సి ఉంటుంది.

మాకు సమాచారమే లేదు...

నాగభూషణం, శానిటరీ ఇన్‌స్పెక్టర్

చికెన్ వ్యర్థాల తరలింపుపై మాకు ఎలాంటి సమాచారం లేదు. ఇంజనీరింగ్ విభాగానికి సమాచారం ఉండే అవకాశం ఉంది. మేము వ్యర్థాల గురించి మానిటరింగ్ చేయడం లేదు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన వాహనం

- తప్పిన పెనుప్రమాదం



ఒకవైపునకు ఒరిగిన స్తంభం

మల్యాల, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మల్యాల క్రాస్‌రోడ్డు నుంచి నూకపల్లి-రామన్నపేట వెళ్లేమార్గం మూల మలుపులోగల హైమాస్ట్ లైట్ల పోల్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో స్తంభం వంగిపోగా త్రుటిలో ప్రమాదం తప్పింది. పక్కనే విద్యుత్ తీగలు ఉండగా వాటిపై పడితే ప్రమాదం చోటు చేసుకునేది అని నూకపల్లి గ్రామస్థులు తెలిపారు. ఈ ప్రాంతంలో రహదారివిస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో వాటికి సంబంధించిన వాహనాలు ఇష్టారీతిన వెళ్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

హుజూరాబాద్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పదవీ విరమణ పొందిన ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గెజిటెడ్, నాన్‌గెజిటెడ్, ఉపాధ్యాయుల పెన్షనర్ల కార్మికుల రాష్ట్రజాయింట్ సెక్రెటరీ మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ డిమాండ్ చేశారు. ఆదివారం హుజూరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ ఈహెచ్ఎస్ పెండింగ్, మెడికల్ బిల్లులు, 5డీఏలు, 317జీవో ద్వారా ఎంతోమంది ఉద్యోగులు ఇప్పటివరకు మానసికంగా కుమిలిపోతున్నారన్నారు.

సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణధీవే వర్ధంతి

పెద్దపల్లి రూరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మహనీయుల స్ఫూర్తితో సామాజిక అణచివేతపై పోరాడాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. భారత కార్మిక ఉద్యమ నిర్మాత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదీవే వర్ధంతి సందర్భంగా శాంతినగర్ సిఐటియు కార్యాలయంలో రణదీవే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లాకార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ రణదీవే విద్యార్థి దశనుంచే జాతీయ ఉద్యమంలో పాల్గొన్నారని, స్వాతంత్రోద్యమంలో ముఖ్యపాత్ర పోషించారని, ఆ సమయంలోనే కార్మిక వర్గాన్ని సంఘటితం చేశారన్నారు. సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడిగా దేశంలో కార్మికవర్గ రాజ్య స్థాపన లక్ష్యంగా సమరశీల పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. నాయకులు జి, జ్యోతి, సీపెల్లి రవీందర్, ఎండిఖాజా, నాగయ్య, ఆకుల రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీటీ రణధీవే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మాతా శిశు కేంద్రంలో ఆక్సిజన్ ప్లాంట్

- రోగులకు అత్యవసర సమయాల్లో తీరనున్న కష్టాలు



జగిత్యాల మాతా శిశు కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంట్

జగిత్యాల అర్బన్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలో 21లక్షల రూపాయల నిధులతో ఆక్సిజన్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని మాత శిశు కేంద్రంతోపాటు త్వరలో ప్రారంభం కానున్న 50పడకల క్రిటికల్‌కేర్ యూనిట్‌లో రోగులకు ఆక్సిజన్ కొరత తీరనుంది. ప్రస్తుతం రోగులకు అత్యవసర సమయంలో ఆక్సిజన్ అవసరం అయితే సిలిండర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. మాతా శిశు కేంద్రంలో చిన్నారులకు, బాలింతలకు అనేక సందర్భాల్లో ఆక్సిజన్ అవసరం అవుతుంది. చాలాసార్లు బాలింతలకు ఆక్సిజన్ అవసరం అవుతుంది. ప్లాంట్ ఏర్పాటుతో సిలిండర్ కష్టాలు తీరనున్నాయి. క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభం అయితే ప్రధానాసుపత్రిలోని అనేకసేవలు ఇక్కడికి మారనున్నాయి. సర్జరీలు, ప్రమాదాల బారిన పడిన వారికి కూడా క్రిటికల్ కేర్‌లోనే చికిత్స అందించాల్సి ఉంటుంది. ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటుతో ఆక్సిజన్ కొరత తీరనుంది. ఆక్సిజన్ ప్లాంట్ పైప్‌లైన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. మరో పది రోజుల్లో రోగులకు అందుబాటులోకి రానుంది.

తీరనున్న ఆక్సిజన్ సమస్య

- డాక్టర్ సుమన్, ఆసుపత్రి సూపరింటెండెంట్

పది వేల లీటర్ల సామర్థ్యం గల ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణానికి ఆరోగ్య శాఖ నిధుల నుంచి 21 లక్షల రూపాయలను వెచ్చించాం. పదివేల లీటర్‌ల సామర్థ్యం గల ఆక్సిజన్ ప్లాంట్‌లో లిక్విడ్ ఆప్షన్ ఆక్సిజన్ నింపుతారు. ఈ ప్లాంట్ నుంచి ఏవి కాయిల్ ద్వారా డిస్ట్రిబ్యూటరీ సిస్టం నుంచి మాత శిశు కేంద్రానికి మరియు క్రిటికల్ కేర్ యూనిట్‌కు ఆక్సిజన్ సరఫరా అవుతుంది.

జలాశయాలు, చెరువుల వద్ద భద్రత డొల్ల

- గాలిలో కలుస్తున్న అమాయకుల ప్రాణాలు
- లేక్ పోలీస్, బ్లూకోల్ట్స్ గస్తీపై విమర్శలు
- పట్టించుకోని ఎస్సారెస్పీ, చెరువు కమిటీలు
- జాడలేని ప్రాజెక్టు లష్కర్, వాచ్‌మెన్



కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని జలాశయాలు, చెరువులు, కుంటల వద్ద భద్రత డొల్లగా మారింది. ముఖ్యంగా వేసవిలో జలాశయాలు, చెరువులు, కుంటలు, వాగుల్లో ఈత, స్నానంకోసం వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలోమునిగి మృత్యువాత పడుతున్నారు. ప్రతీవేసవిలో జిల్లావ్యాప్తంగా 10 మంది వరకు ప్రాణాలు కోల్పతున్నారు. శనివారం ఓ యువకుడు తన పెంపుడు కుక్కతోపాటు మానేరు జలాశయంలో నీట మునిగి మరణించాడు. మార్చి 29న రేకుర్తిలోని పెంటమ్మ చెరువు వద్దకు పెంపుడు కుక్కతో వెళ్లిన బాలిక దానిని రక్షించబోయి ప్రమాదవ శాత్తు నీట మునిగి మృత్యువాత పడింది. వారంరోజుల వ్యవధి రెండు నిండుప్రాణాలు గాలిలో కలిశాయి. ఫిబ్రవరి 28న మానేరు జలాశయంలో ఈతకువెళ్లిన రవీందర్‌రావు అనే ఆర్టీసీ ఉద్యోగి నీటమునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, కార్మికులు, కూలీలు, ఇతరులు పని నుంచి ఉపశమనం పొందడానికి అందుబాటులో ఉన్న కరీంనగర్‌లో శివారులోని మానేరు జలాశయం వద్దకు వస్తుంటారు. పరీక్షలు ముగియడం, వేసవి సెలవులతో విద్యార్థులు కూడా జలాశయాన్ని సందర్శించడానికి భారీ సంఖ్యలో వస్తుంటారు. జలాశయంలో మట్టితొలగించిన బొందలు, నీటి లోతు, నాచు, బుడుగులు ప్రమాదకరంగా మారి ప్రాణాలను బలితీసుకుంటున్నాయి. ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలలో కంచె, సూచికలు ఏర్పాటు చేయక పోవడంతో సంఘటనలు సంభవిస్తున్నాయి. విషయం తెలిసినా ప్రాజెక్టు అధికారులు, పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేయలేదు. దిగువ మానురు జలాశయం వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి పదుల సంఖ్యలో లస్కర్‌లు, వాచ్‌మెన్‌తోపాటు సూపర్‌వైజర్, ఏఈ తదితరులు ఉన్నా జాడ లేదు. వీరంతా కేవలం డ్యాం కట్టపై నామమాత్రంగా విధులు నిర్వహిస్తూ వేల రూపాయల వేతనాలు పొందుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదాలు జరిగిన సమయాల్లో ఒకటి రెండు రోజులు భద్రతను ఏర్పాటు చేసి ఆ తరువాత వదిలేయడంతో సంఘటనలు పునరావృతమవుతున్నాయి. మానేరు జలాశయం వద్ద శాశ్వతంగా ఒక అవుట్ పోస్టును ఏర్పాటు చేస్తేనే ప్రమాదాలు జరుగకుండా ఉంటాయని నగర ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పోలీసులు, ప్రాజెక్టు అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా బందోబస్తు చర్యలను చేపట్టాలని కోరుతున్నారు.

లేక్ అవుట్‌పోస్ట్‌లో సిబ్బందిలేమి.. నామమాత్రపు గస్తీ..

మానేరు జలాశయం వద్ద ప్రమాదాలు జరుగకుండా లేక్ అవుట్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసినా కొంత కాలంగా సిబ్బందిలేమితో గస్తీ నామమాత్రంగా ఉంటోంది. ఇంతకుముందు లేక్ అవుట్ పోస్ట్‌లో ఒక ఎస్ఐతోపాటు ఏఎస్ఐ, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోం గార్డులు వంతులవారీగా రౌండ్ ద క్లాక్ కట్టపై పెట్రోలింగ్ నిర్వహించేవారు. లేక్ పోలీసుల వద్ద ఒక డ్రోన్‌కెమెరా, బైనాక్యులర్, పెట్రోలింగ్ సైకిళ్లు, బైక్‌లు అందుబాటులో ఉండేవి. ప్రస్తుతం అవేవి కనపడడంలేదు. అసలు లేక్ అవుట్‌పోస్ట్ ఉన్నట్లా? లేనట్లా? అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. డ్యాం కట్టపై పెట్రోలింగ్ లేక పోవడంతో వేకువజామున జనం వాకింగ్‌కు రావడం తగ్గించారు. మరో వైపున డ్యాంకట్టపై విపరీతంగా కుక్కల బెడద ఉంది. డ్యాం కట్టపై ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలు ఒక రోజు పనిచేస్తే రెండు రోజులు మొరాయిస్తాయి. సమస్యలను పరిష్కరించి భద్రత కల్పించాలని పలుమార్లు మొరపెట్టుకున్నా స్పందన కనపడడంలేదని వాకర్స్ వాపోతున్నారు. ఇప్పటికయినా ప్రభుత్వ అధికారులు సమన్వయం చేసుకొని జలాశయం వద్ద భద్రతను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

నేడు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

- ఏటా వివిధ కార్యక్రమాలు
- ఈ ఏడాది థీమ్ 'తల్లి, నవజాత శిశువు ఆరోగ్యం'



సుభాష్‌నగర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మంచి ఆహారపు అలవాట్లు, జీవన శైలి సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. పౌష్టికాహారం, వ్యాయామంపై వ్యక్తి గతంగా దృష్టిపెట్టాలి. పోటీ ప్రపంచంలో ఆరోగ్యం గురించి ఆలోచించకుండా మాన వాళి పరుగులు పెడుతోంది. దీంతో అనారోగ్యం బారిన పడుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ప్రతీ ఒక్కరికి ఆరోగ్య సంరక్షణపై అవగాహన అవసరమని డబ్ల్యూహెచ్‌వో భావించింది. ఏటా ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ప్రపంచ ఆరోగ్యానికి ప్రధాన ప్రాముఖ్యత ఉన్న అంశంపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలను చేపడుతోంది. ప్రజలను ఆరోగ్యకరమైన అలవాట్ల వైపు ప్రోత్సహించడం, ఆరోగ్య వరనరులు అందరికి చేరేలా చేయడం ద్వారా ఆయుష్షను పెరగడం వంటివి సాధ్యమని పేర్కొంటోంది. ముఖ్యంగా యువతకు సంబంధించిన ఆరోగ్య సమస్యలను నిరవారించడానికి వివిధ అంశాలతో యువతను లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టింది. ఆరోగ్య రంగంలో పరిశోధనలను ప్రోత్సహించడానికి, మెరుగుపరచడానికి సంస్థ ప్రోత్సాహం అందిస్తోంది.

అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే..

అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ కొన్ని విషయాలను పాటించాలని సూచించింది. దినచర్యలో భాగంగా కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. ఇ లా చేయకపోతే ప్రజలు ఊడకాయం, బద్ధకం, నీరసం, మధు మేహం వంటి రోగాల బారినపడతారు. ప్రతీ రోజు గంట వ్యాయామం చేస్తే మనిషి ఆరోగ్యంగా జీవించగలడని సంస్థ పేర్కొంది.

మాతాశిశు ఆరోగ్య సంరక్షణ

ఈ సంవత్సరం తల్లి, నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణపై డబ్ల్యూహెచ్ వో దృష్టి సారించింది. ఏడాది పొడవునా తల్లి నవజాత శిశుల మర ణాలను నివారించడం, అవగాహన పెంపొందించడం, గర్భదారణ సమ యంలో మాత్రమే కాకుండా దీర్ఘకాలికంగా మహిళలు, శిశువుల ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపర్చడం వంటివి లక్ష్యంగా పెట్టుకుంది. గర్భం, ప్రసవాలకు సంబంధించిన సమస్యలతో ప్రపంచ వ్యాప్తంగా ఏటా 30 లక్షల మంది మహిళలు మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలు చెబుతున్నాయి. ఇంకా బాధాకరమైన విషయం ఏమిటంటే రెండు మిలి యన్లకు పైగా శిశువులు పుట్టిన మొదటి నెలలోనే ప్రాణాలు కోల్పోతున్నారు. సరైన జాగ్రత్తలతో ఈ మరణాలను నివారించవచ్చని సంస్థ వెల్లడించింది. ఈ ఆందోళనకరమైన లెక్కలు తల్లి, నవజాత శిశవుల ఆరోగ్యం కోసం పోరాటం ఇంకా ముగియలేదనే విషయాన్ని మనకు గుర్తు చేస్తున్నాయి. కేవలం ప్రసవాలపైనే కాకుండా ప్రసవం తరువాత మహిళల దీర్ఘకాలిక ఆరోగ్యంపై కూడా దృష్టి కేంద్రీకరించాలి. తల్లులు, నవజాత శిశువుల విభిన్న అవసరాలను తీర్చడానికి ఆరోగ్య వ్యవస్థలు అభివృద్ధి చెందాలి.

ట్రాక్టర్ డ్రైవర్ల వేతనాలు పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకుడు చిలుక శంకర్

జ్యోతినగర్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఎన్టీపీసీ ఏరియా ట్రాక్టర్ డ్రైవర్ల వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టియు అనుబంధ రామగుండం ఏరియా మోటార్‌వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఆదివారం మోటార్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఇఫ్టూ కార్యాలయంలో జరిగింది. ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు చిలుక శంకర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ట్రాక్టర్ డ్రైవర్లకు నెలకు రూ.24000 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రూ.15,100 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. రోజురోజుకు నిత్యావసర ధరలు పెరుగుతున్నాయన్నారు. గతంలో కుదుర్చుకున్న వేతన ఒప్పందం ఈనెల30తో ముగుస్తున్నందున కొత్త వేతన ఒప్పందం చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రతి డ్రైవర్‌కు సంవత్సరానికి ఒక జత యూనిఫాం(రూ 5వేలు), రెయిన్ కోటు, బూట్లు, హెల్మెట్ ఇవ్వాలని సమావేశంలో తీర్మానించారు. బోనస్, లీవులు, ప్రమాదంలో గాయపడితే డ్రైవర్‌కు పూర్తిస్థాయి చికిత్స చేయించాలని, ఆకాలానికి వేతనంచెల్లించాలని తీర్మానించారు. సమావేశంలో యూనియన్ నాయకులు గుండురాజన్న, బి.కొమురన్న, బి.శ్రీనివాస్, సురేష్, తిరుపతి, కుమారస్వామి, సంజీవ్,రమేష్ పాల్గొన్నారు.

కమనీయం.. రామయ్య కల్యాణం

- రాజన్న సన్నిధిలో రామయ్య కల్యాణ ఘట్టం
- కనులారా వీక్షించి పులకించిన భక్తజనం
- పట్టువస్త్రాలను సమర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మంగళసూత్రాన్ని భక్తులకు చూపుతున్న అర్చకుడు

కళ్యాణానికి హాజరైన శివసత్తులు

వేములవాడ కల్చరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): జనసంద్రమైన వేములవాడ రాజన్న క్షేత్రం భక్తి భావంతో ఉప్పొంగింది. సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కన్నుల పండువలా నిర్వ హించారు. రాజన్న సన్నిధిలో నిర్వహించిన రామయ్య కల్యాణ తంతును కనులారా వీక్షించిన భక్తజనం పులకించిపోయారు. రాజన్న ఆలయంలో శ్రీరామనవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం శ్రీరాజరాజేశ్వరస్వామి వారితో పాటుగా శ్రీసీతారామచంద్రస్వామి, శ్రీఅనంతపద్మనాభస్వామి వారలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గర్భగుడిలోని మూలవిరాట్టు మూర్తులకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులను భక్తుల కోలాహలం, మంగళ వాయిద్యాల, కోలాటాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చారు. శ్రీసీతారామచంద్ర స్వామివార్ల కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా అత్యంత వైభవంగా జరిపించారు. రాచంద్ర స్వామి గొప్పతనాన్ని వర్ణిస్తూ, సీతమ్మతల్లి అణకువను వివరిస్తూ కల్యాణతంతు అంగరంగవైభవంగా సాగింది. కాగా సీతారాముల కల్యాణ మహోత్సవ విశిష్టతను భక్తులకు వివరించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన శ్రీసీతారాముల కల్యాణఘట్టం మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది.

భారీగా తరలివచ్చిన భక్తులు..

వేములవాడ రాజన్న ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వ హించిన శ్రీసీతారామచంద్రుల కల్యాణ మహోత్స వానికి భక్తులు భారీగా తరలివచ్చారు. శనివారం రాత్రి భక్తులు తరలివచ్చి రాజన్న ఆలయ వసతి గదులతో పాటుగా ఆలయ ఆవరణలో విడిది చేశారు. సుమారుగా 50 వేలకు పైగా భక్తులు రాజన్న ఆలయానికి తరలివచ్చినట్లు ఆలయాధికా రులు అంచనా వేస్తున్నారు. కల్యాణాన్ని తిలకిం చేందుకు వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా ఆలయ అధికారులు చల్లని నీటిని, మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. భక్తులు వీక్షించేం దుకు ఎల్‌ఈడీ స్ర్కీన్‌లను ఏర్పాటు చేశారు. దీంతో రాజన్న ఆలయ ప్రాంగాణం, ఆవరణతో పాటుగా పురవీధులు భక్తులతో కిటకిటలాడాయి. దీంతో భక్తులు శ్రీసీతారామచంద్ర స్వామివారిని దర్శించు కున్నారు.



కల్యాణం కోసం తీసుకువచ్చిన మంగళసూత్రం

● స్వామివారిని పెళ్లాడిన హిజ్రాలు..

వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో నిర్వహించిన సీతారామచంద్ర స్వామి దివ్య కల్యాణమహోత్సవానికి పెద్ద సంఖ్యలో ధారణ చేసుకున్న శివపార్వతులతో పాటుగా హిజ్రాలు తరలించ్చారు. అర్చకులు స్వామివారి కల్యాణ తంతు జరుపుతున్న సమయంలో శివపార్వతులు, హిజ్రాలు ఒకరిపై ఒకరు జిలకర్రబెల్లం పెడుతూ, మంగళసూత్రాన్ని మెడలో కట్టుకుంటూ తలంబ్రాలు చల్లుకుంటూ శ్రీస్వామి వారిని మనువాడినట్లు స్మరించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.



తలంబ్రాలు పోసుకుంటున్న హిజ్రాలు

ఒకరిని ఒకరు పెళ్లి చేసుకుంటున్న హిజ్రాలు

పట్టు వస్త్రాలు సమర్పించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో నిర్వహించే శ్రీసీతారామంచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్-వనజ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి శ్రీస్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో, పాడిపంటలతో కాలకాలం వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు కళకళలాడాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. స్వామివారికి రాజన్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌లు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తరఫున బీజేపీ నాయకులు పట్టువస్త్రాలను సమర్పించారు. కాగా ఎస్పీ మహేష్ బి. గితే దర్శించుకోగా ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి స్వామివార్లకు ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. టౌన్ సీఐ వీరప్రసాద్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఏనుగు మనోహర్‌రెడ్డి, నాగం కుమార్, రొండి రాజు, కనికరపు రాకేష్‌తో పాటుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శ్రీస్వామి వారిని దర్శించుకుని తరించారు.



పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఈవో వినోద్‌రెడ్డి, కమిషనర్ అన్వేష్



స్వామి వారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

నేత్రపర్వంగా స్వామివారి రథోత్సవం

- ఉత్సాహంగా కొనసాగిన శోభాయాత్ర
- నృత్యం చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ కల్చరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో సీతారాములు కల్యాణం వైభోవోపేతంగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులకు రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు ఆలయంలో పల్లకీ సేవ నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో వినోద్‌రెడ్డి పల్లకీ మోసి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవం మీద కొలువుదీరిన ఉత్సవమూర్తులను పట్టణ వీధుల్లో ఊరేగింపుగా నిర్వహించారు. ఊరేగింపు కార్యక్రమానికి భారీ సంఖ్య లో భక్తులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రథోత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి కుంకుమ చల్లుతూ ఉత్సహంగా కని పించారు. భక్తులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఎత్తుకుని నృత్యాలు చేశారు.

● ఆకట్టుకున్న హిజ్రాల నృత్యాలు..

సీతారాముల కల్యాణం అనంతరం సాయంత్రం స్వామివారి రథోత్సవంలో హిజ్రాలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రథోత్సవం ముందు డీజే సౌండ్స్, డప్పుచప్పుళ్ల మధ్య హిజ్రాలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాం



నృత్యం చేస్తున్న హిజ్రాలు

సప్తశతిలో డాక్టర్ నలిమెల సప్త పుస్తకాల ఆవిష్కరణ



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సాహితీవేత్తలు

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): సాహితీ సోపతి ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన బహుభాషావేత్త, కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్ రాసిన ఏడు పుస్తకాలను ఆదివారం ఫిలింభవన్‌లో ఆవిష్కరించారు. 2002 నుంచి ఫేస్‌బుక్‌లో తెలంగాణ భాష, సాహిత్యంపై సమాలోచనంగా రాసిన 'మాటల మూటలు' పుస్తకాన్ని కవి, సీనియర్ పాత్రికేయుడు నగునూరి శేఖర్ ఆవిష్కరించారు. ఆ పుస్తకాన్ని చిన్ననాడు పాలు ఇచ్చి పెంచిన తల్లి నరసవ్వకు అంకితమిచ్చారు. భాస్కర్ 17వ సంవత్సరంలో రాసుకున్న 'ప్రణయ హృదయాలు' నవలను కవి, విమర్శకుడు అన్నాడి గజేందర్‌రెడ్డి ఆవి ష్కరించారు. 'చెలిమెలు' పుస్తకాన్ని కవి, కాలమిస్ట్ అన్నవరం దేవేందర్ ఆవిష్కరిం చగా కామారెడ్డిలో అద్దెకు ఉన్న ఆకుల నరసింహులుకు అంకితమిచ్చారు. 'ఆరు బెంగాలి కథలు' పుస్తకాన్ని కవి, గాయకుడు గాజోజు నాగభూషణం ఆవిష్కరించగా ఇంటి ఎదురుగాఉన్న భాస్కర్‌కు ప్రేరణ కల్గించిన ఎల్.నారాయణకు అంకితమిచ్చారు. 'తెలుగు క్రియా పదకోశం' అసిస్టెంట్ ప్రొఫెసర్ బూర్ల వేంకటేశ్వర్లు ఆవిష్కరంచగా కోలా విజయ సాయికి అంకితమిచ్చారు. తెలంగాణ మాస పత్రికకకు శీర్షికగారాసిన 'తెలంగాణ పలుకుబడి' వ్యాసాలను రచయిత కందుకూరి అంజయ్య ఆవిష్కరించగా ఎర్రం రాగులన్నకు అంకితమిచ్చారు. చతురలో వచ్చిన కన్నడ అనువాద నవల 'కుండి' పుస్తకాన్ని రచయిత కూకట్ల తిరుపతి ఆవిష్కరించగా నిజాం వెంకటేశంకు అంకితమిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ రఘురామన్ మాట్లాడుతూ కొవిడ్ సమయంలో 200 పుస్తకాలు చదివానని, పీఎస్ రవీంద్ర పరిచయం చేసిన తర్వాత నలిమెల భాస్కర్ రచనలు చదివానని అన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే మనస్తత్వం భాస్కర్ సొంతమన్నారు. కరీంనగర్‌లో కొత్త తరాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఎన్నీల ముచ్చట్లు ప్రారంభించి నవకవి తరానికి నాంది పలికారన్నారు. జూకంటి జగన్నాథం, పొన్నం రవిచంద్ర, పెద్దింటి అశోక్‌కుమార్, రంగినేని మోహన్ రావు, పిఎస్ రవీంద్ర, మాడిశెట్టి గోపాల్, డాక్టర్ వాసరవేని పర్శరాం, మనోహర్‌రెడ్డి, మోత్కుల నారాయణ, బూర దేవానందం, మద్దికుంట లక్ష్మణ్, తిరుపతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి అన్నవరం దేవేందర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మధుశ్రీ, పెనుగొండ సరసిజ, గుండు రమణయ్య, సీవీ కుమార్, దాయరకుంట శంకరయ్య, పెనుగొండ బసవేశ్వర్, నడిమెట్ల రామయ్య, నసీరొద్దీన్, వరప్రసాద్, తిరుపతి, సుజాత, వేణు, డాక్టర్ మచ్చ హరిదాసు తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్‌తో తల్లి మృతి

- చికిత్స పొందుతున్న కుమారుడు

రుద్రంగి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): ఫుడ్ పాయిజన్‌తో తల్లి మృతిచెందగా కూమారుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన కాదాసు పుష్పలత(35), కుమారుడు నిహాల్(6) ఈ నెల 4న రాత్రి గోదుమ రొట్టెలు తిన్నారు. అయితే అదే రాత్రి వాంతులు విరోచనాలు కావడంతో స్థానికంగా చికిత్స అందించారు. ఉదయం మళ్లీ తల్లీ, కుమారుడు అస్వస్థతకు గురికావడంతో వెంటనే కోరుట్లలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ తల్లి పుష్పలత మృతిచెందింది. కూమారుడి పరిస్థితి విషమించడంతో వరంగల్ ఏంజీఏం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై విచారణ చేపట్టినట్టు ఎస్ఐ అశోక్ తెలిపారు.

శ్రీరాముడి కృప అందరిపై ఉండాలి



కరీంనగర్ మహాశక్తి ఆలయంలో ప్రసంగిస్తున్న రాధామనోహర్‌దాస్

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): సీతారామచంద్ర స్వామి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆధ్యాత్మిక వేత్త రాధామనోహర్‌దాస్ అన్నారు. కరీంనగర్ మహాశక్తి ఆలయంలో ఆదివారం నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రామనవమి నుంచి మరో రామనవమి వరకు రామాయణం చదవాలని సూచించారు. ఇంట్లో పుస్తకం లేకపోతే కొనుక్కోవాలన్నారు. మనిషై పుట్టిన వాడు మరణించే లోపు ఒక్కసారైనా పూర్తిగా భగవద్గీత చదవాలన్నారు. శ్రీరామనవమికి ముందు మన ప్రధాని రామాలయం ఇచ్చారని, మనజెండా ఎగరని స్థలంలో జెండా ఎగురేశార న్నారు. ప్రస్తుతం కశ్మీర్‌లో మన జెండా ఎగురవేయడంతోపాటు దీపావళి వేడుకలు జరుపుకుంటున్నారని అన్నారు. స్నానం, ధ్యానం,జ్ఞానం మరువకూడదని అన్నారు. ఎక్కడ తింటున్నామో, ఎక్కడ కొంటున్నామో కశ్చితంగా చూసుకోవాలని సూచించారు. లేక పోతే మన ధర్మానికి హాని జరుగుతుందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆధారులున్న ధర్మం మనదని అన్నారు. ఎవిడెన్స్, ఎథిక్స్, ఎఫిక్స్ ఉన్నవి కనుకనే భారత దేశాన్ని ప్రపంచంలో ఏ దేశం కూడా దోచుకోలేదని అన్నారు. సర్వే జనా సుఖినో భవంతు అనే కాన్సెప్ట్ మన బ్లడ్‌లో, హెడ్‌లో, ఈ మట్టిలో ఉందని అన్నారు. భారత్ బాగుండాలంటే హిందువులు బాగుండాలని తెలిపారు.



తలంబ్రాల వేడుక

కల్యాణం.. కమనీయం..

భద్రాద్రిలో వైభవంగా సీతారాముల పరిణయం

దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాచలంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

భక్తి పారవశ్యంలో సినీ నటి కొణిదెల నిహారిక



ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్న దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

కల్యాణ వేడుకలో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు, డిప్యూటీ సీఎం భట్టి దంపతులు

టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పిస్తున్న చైర్మన్ బీఆర్ నాయుడు



కల్యాణం అనంతరం తిరువీధి సేవకు బయలుదేరిన సీతారాములు



రామాలయంలో అర్చక బృందంతో సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం


రామోజిపేట గ్రామంలో శ్రీసీతారాముల కల్యాణోత్సవం


పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణ, కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా


రాచర్లగొల్లపల్లిలో మంగళసూత్రం చూపుతున్న పురోహితుడు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): సీతారాముల కల్యాణోత్సవాలు మండలంలో కన్నులపండువగా జరిగాయి. రామోజిపేట సీతారామాశ్రమంలో ఉదయం జన్మోత్సవం, మధ్యాహం కల్యాణోత్సవం జరిగింది. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జయశ్రీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సెస్‌డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, జడ్పీ మాజీ వైస్‌చైర్మన్ సిద్దం వేణు, మాజీ ఎంపీపీలు రమణారెడ్డి, అయిలయ్య, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రామయ్య కల్యాణం రమనీయంగా జరిగింది. మండల కేంద్రంలోని అశ్విని ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యులు సత్యనారాయణస్వామి అన్నదానం చేశారు. ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్యలు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సీతారామ చంద్రస్వామిని రథంపై గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు.

● గంభీరావుపేట : మండల కేంద్రంలోని శ్రీరామాలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తుల కన్నుల పండువగా జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి, స్వామి కళ్యాణాన్ని తిలకించారు. మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం సతీసమేతంగా వచ్చి, స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ పునర్ నిర్మాణ కమిటీ చైర్మన్ నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

● ముస్తాబాద్ : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ శరత్‌రావు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పలువురు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

● సిరిసిల్ల రూరల్ : సిరిసిల్ల అర్బన్ పరిధిలోని గ్రామాల్లో సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగింది. తాజా మాజీ కౌన్సిలర్లు భూక్య రెడ్డినాయక్, పోచవేని సత్యఎల్లయ్య, పాతూరి రాజిరెడ్డి, బుర్ర లక్ష్మీ, బొల్గం నాగరాజుగౌడ్, చెన్నమనేని కీర్తికమలాకర్‌రావు, లింగంపల్లి సత్యనారాయణ, మున్సిపల్ మాజీ కో అప్షన్ సభ్యుడు గొల్లపల్లి బాలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎరవెల్లి వెంకటరమణారావు, విజయ డెయిరీ జిల్లా చైర్మన్ దడిగెల శ్రావణ్‌రావు, మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షుడు అగ్గిరాములు, పెద్దూర్ సింగిల్‌విండో చైర్మన్ జీల కిషన్‌యాదవ్, వైస్‌చైర్మన్ బెజ్జారం నారాయణగౌడ్, జూపల్లి శ్రీనాథ్‌రావు, గంద్ర రమేష్‌రావు, ఎరవెల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ చల్ల హరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి : మండలంలోని పద్మనగర్, తంగళ్లపల్లి, గోపాలరావుపల్లె, కస్బెకట్కూర్ తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణం కన్నుల పండువగా జరిగాయి. వేలాది మంది భక్తులు సీతారాముల కల్యాణాన్ని వీక్షించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

● చందుర్తి : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సీతారామ స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, రిటైర్డ్ ఈఈ ఉప్పుగంటి గోవిందరావు, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, పలువురు నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


జోగాపూర్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..


మామిడిపెల్లిలో స్వామివారి తాళిబొట్టును చూపిస్తున్న అర్చకులు

● కోనరావుపేట : మండలంలోని మామిడిపల్లి, మల్కాపేట గ్రామాల్లోని ఆలయాల్లో సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. స్వామివారి కల్యాణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ లక్ష్మీనరసింహారావు దంపతులు, మాజీ మంత్రి చల్మెడ ఆనందరావు కుటుంబ సభ్యులు పలు పార్టీల నేతలు మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చకాల ఎల్లయ్య, వివిధ పార్టీల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, రాఘవరెడ్డి, ఫిరోజ్ పాషా, తాళ్లపల్లి ప్రభాకర్, మల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, గోపాడి సురేందర్‌రావు, మిర్యాల కట్ బాలాజీ, గొట్ట రామచంద్రం, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

● వీర్నపల్లి : మండల కేంద్రంలోని కల్యాణసీతారామాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో తలంబ్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు వేళ్లతో వడ్లు తీసి తలంబ్రాలు తీసుకొచ్చారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సాయంత్రం మహిళలు కోలాటలు ఆడుతూ, భక్తులు డప్పు చప్పుల్లతో నృత్యాలు చేస్తూ శ్రీ సీతారాముల వారిని ఊరేగించారు. అంతకుముందు వేడుకల్లో మాజీ మంత్రి సుద్దాల దేవయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గరిపల్లి దేవరాజు, ఉపాధ్యక్షుడు భూత శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి సామల హన్మయ్య, కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

● రుద్రంగి : మండల కేంద్రంలోని హనుమన్ దేవాలయంతో పాటు మానాల అటవీ ప్రాంతంలోని గండి హనుమాన్ దేవాలయం వద్ద సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాగా, కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆది శ్రీనివాస్‌ను సత్కరించి స్వామి వారి జ్ఞాపికను అందజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూం జలపతి, మాజి జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ వైస్‌ఎంపీపీ పిసరి చిన్న భూమయ్య, మాజీ సర్పంచ్‌లు తర్రె ప్రభలత మనోహర్, మానాల సర్పంచ్ అల్లూరి మానస, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కేసిరెడ్డి నర్సరెడ్డి, కోమిరె శంకర్, గండి నారాయణ, జక్కు మోహన్, మాడిశెటి అబిలాష్, ఇప్ప మహేష్, ఆకుల గగన్, తర్రె లింగం, సూర యాదయ్య, వంగ మనోజ్, ఎర్రం అరవింద్, చెలుకల శ్రీకాంత్, పాల్గొన్నారు.

● వేములవాడ కల్చరల్ : వేములవాడ మండలం అగ్రహారం హనుమాన్ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల ఉదయం ఆలయంలోని ఓపెన్‌స్లాబ్ ఏర్పాటు చేసిన ప్రత్యేక కల్యాణవేదికపైన కల్యాణ తంతును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ ఈవో శ్రీనివాస్‌తో పాటు ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు. కాగా, కల్యాణానికి వచ్చే భక్తులకు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉచిత మజ్జిగ ప్యాకెట్లను పంపించగా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భక్తులకు అందించారు.


గంభీరావుపేటలో..


రుద్రంగిలో..


చిన్నబోనాలలో..

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని సెలెస్టియల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో ఆదివారం డ్రాగన్ ఫిట్ షాట్ కాన్ కారాటే అకాడమీ ఆధ్వర్యంలో సిరిసిల్ల విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను నిర్వహించారు. ఇందులో పంచెస్, బ్లాక్స్, కిక్స్, మూవింగ్ మూమెంట్స్ కాటా, స్పేరింగ్ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వివిధ రకాల కలర్ బెల్ట్స్ సర్టిఫికేట్‌లను అందించారు. ఈ కరాటే పోటీల్లో శ్రీనిక, లాస్య, ప్రియలకు గ్రీన్ బెల్ట్, కారుణ్య, శ్రీజ, ధరణిలకు అరెంజ్ బెల్ట్, నిత్యశ్రీ, అలేఖ్య, వర్షిణిలకు ఎల్లో బెల్ట్‌లను సాధించారు. ఈ కార్యక్రమంలో సెలెస్టియల్ హైస్కూల్ కరస్పాండెంట్ రాధాకృష్ణ, తాజా మాజీ కౌన్సిలర్ గూడూరి భాస్కర్, సీనియర్ కరాటే మాస్టర్ కుమ్మరి మల్లేశం, కరాటే మాస్టర్స్ మామిడాల సమ్మయ్య, టమటం రామానుజమ్మ, కరాటే మాస్టర్ నాగుల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రామోజిపేట ఆలయ అభివృద్ధికి కృషి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): రామోజిపేట గ్రామంలోని శ్రీసీతారామాశ్రమంలో సమస్యలు తీర్చుతామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝాలు పేర్కొన్నారు. కళ్యాణోత్సవ వేడుకలలో ఆదివారం పాల్గొనగా ఆలయంలో తాగునీటి ఎద్దడి ఉందని ఆలయ ప్రధాన అర్చకుడు సీతారామశర్మ పేర్కొన్నారు. దీనితో రెండు రోజుల్లో బోర్ వేసి, వాటర్ ట్యాంకు నిర్మిస్తామని, హనుమాన్ భక్తులు ఉండటానికి గదుల నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. శ్రీ రాములు ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండి, పంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యేను ఆలయ అర్చకులు ఘనంగా సత్కరించారు.

సిరిసిల్ల ప్రెస్‌క్లబ్ కార్యవర్గం

సిరిసిల్ల, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల ప్రెస్‌క్లబ్ ఎన్నికలు ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగాయి. 83 మంది సభ్యులకు 82 మంది సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల అధికారులగా కరుణాల భద్రాచలం, తడుక విశ్వనాథం, టివి నారాయణ వ్యవహరించారు. రెండవసారి అధ్యక్షుడిగా అకుల జయంత్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా బొడ్డు పర్శరాములు, ప్రధానకార్యదర్శి అడెపు మహేందర్, సహాయ కార్యదర్శిగా కంకణాల శ్రీనివాస్, కోశాధికారిగా వంకాయల శ్రీకాంత్‌లు, కార్యవర్గ సభ్యులుగా బుస్స రామనాథం, చౌటపల్లి వెంకటేశం, దుమాల రాము, జంగిలి రాజు, ముండ్రాయి శ్రీనివాస్, పి వేణుకుమార్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన వారిని సభ్యులు ఘనంగా సన్మానించారు.

రూ.10 వేల వేతనం ఇప్పించండి


వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్నా భోజన కార్మిక సంఘం నాయకులు

వేములవాడ, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం తమకు నెలకు పదివేల రూపాయల వేతనం ఇవ్వాలని మధ్యాహ్నాం భోజనం కార్మికులు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కోరారు. ఆదివారం వారు ఆది శ్రీనివాస్‌ను కలిసి విన తిపత్రం అందజేశారు. కనీస ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్‌ఐలాంటి సౌకర్యాలు కల్పించి, 60ఏళ్ల దాటిన తర్వాత రిటైర్ అయిన వారికి రెండు లక్షల రూపాయల బెనిఫిట్స్ అందజే యాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్నా భోజన పథకం కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కడారి రాములు, బీరెడ్డి లక్ష్మీ, నర్సవ్వ, పుష్పలత, లింగంపల్లి లక్ష్మీ, పల్లె బాలలక్ష్మీ, పల్లె మహేశ్వరి, రజిత, శంక రవ్వ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆలయంలో అన్నసత్రం ప్రారంభం

ఇల్లంతకుంట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని గంగాధర ఆలయంలో దామోదర సుబ్రహ్మణ్య అన్నసత్రాన్ని ఆదివారం ప్రారంభించారు. భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నందున ఇబ్బందులు కలగకుండా అన్నసత్రాన్ని ప్రారంభించినట్లు ఆలయ వ్యవస్థాపకులు మూగు నాగరాజుశర్మ పేర్కొన్నారు. రాజేశ్వర్‌శర్మ, సంతోష్‌శాస్త్రిలతో పాటు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు రాచర్లబొప్పాపూర్ గ్రామాల్లోని లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బీఆర్ఎస్ నాయకులు ఆదివారం అందజేశారు. ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, సందీప్, వెంకటనర్సింహారెడ్డి, రాజం, వెంకట్‌రెడ్డి, బాలగౌడ్, నర్సింలు, రమేశ్, దేవేందర్, శివరామకృష్ణ, భీమేశ్వర్, సత్యం, నాగరాణి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

తంగళ్లపల్లి, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మండపల్లి శివారులోని వృద్ధాశ్రమంలో బీజేపీ నాయకులు అన్నదానం చేశారు. మహిళా మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి కర్నే హరిష పుట్టినరోజు పురస్కరించుకొని వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి, నాయకులు పాల్గొన్నారు.

ఆలయ మరమ్మతుకు భూమిపూజ

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని చెన్నకేశవ, శివాలయాలు శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్థులు చేయిచేయి కలిపి మరమ్మతు పనులకు నడుం బిగించారు. ఆలయాలను పరిరక్షించుకోవడానికి ఆదివారం భూమి పూజ చేశారు. గ్రామస్తులు, దాతల సహకారంతో ఆలయాన్ని తీర్చిదిద్దేందుకు పనులను ప్రారంభించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పురోహితుడు విశ్వనాథశర్మ, నాయకులు కృష్ణ హరి, భీమేశ్వర్, వసంత్, బాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ధర్మయ్య, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, గ్రామస్థులు

చందుర్తి ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : చందుర్తి మండలం ఎన్గల్‌లో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు ఆదివారం గ్రామస్థులు క్షీరాభిషేకం చేశారు. మాజీ సర్పంచులు ఏనగంటి శంకర్, లింగంపల్లి సత్తయ్య, నాయకులు ల్యాండే తిరుపతి, గసికంటి ప్రభాకర్, సత్యం, పసుల ప్రణయ్, అజయ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

ఇల్లంతకుంట, ఏప్రిల్ 6(ఆంధ్రజ్యోతి) మండలంలోని అన్ని గ్రామాలలో బీజేపీ ఆవిర్భావదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాలలో ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షుడు అనీల్‌కుమార్, మాజీ అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, దేశెట్టి శ్రీనివాస్, నాయకులు మామిడి హరీష్, మ్యాకల మల్లేశం, శ్రావణ్‌కుమార్, ముత్తక్క, సాయగౌడ్, స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

● గంభీరావుపేట : మండల కేంద్రంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధులు దెవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పత్తి స్వామి, రాజుగౌడ్, కృష్ణకాంత్‌యాదవ్, మహిళ మోర్చా అధ్యక్షురాలు జమున, నాయకులు సత్యనారాయణ, చంద్రం, నాగరాజు, కోడే రమేష్, విగ్నేష్, దేవేందర్, శ్రావణ్, అన్వేష్, నర్సింలు, సర్వోత్తమ్, మోహన్‌రాజు, భాస్కర్, పుల్యా తదితరులు ఉన్నారు.

● ముస్తాబాద్: మండల కేంద్రంలో బారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించి, ఆవిర్భావ దినోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అద్యక్షుడు మెరుగు అంజాగౌడ్, అధికార ప్రతినిది సంతోష్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు నరేష్, క్రాంతి, నాయకులు శ్రీనివాస్‌రావు, గిరిధర్‌రెడ్డి, వెంకన్న, గోపి, శంకర్, కృష్ణ, పద్మ, శ్రావన్, గణేష్, భగత్ తదితరులు ఉన్నారు.

● ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్, పదిర, రాజన్నపేట, అక్కపల్లి, రాచర్లగొల్లపల్లి, రాచర్లబొప్పాపూర్, గుండారం, రాచర్లతిమ్మాపూర్, దుమాల, అల్మాస్‌పూర్, నారాయణపూర్, బండలింగంపల్లి, తదితర గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండు ప్రాంతాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు రాజేశం, బుగ్గారెడ్డి, పర్శరాములు, గాల్‌రెడ్డి, సంజీవరెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, రాజేశం, అనూష్‌యాదవ్, లక్ష్మారెడ్డి, నరేశ్, బుగ్గారెడ్డి, రామచంద్రం, సత్యంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాయిలు, నరేంద్ర, సత్యం, శ్రీశైలం, ఆంజనేయులు, బాలయ్య, స్వామి, సత్తయ్య, ప్రకాశ్, నవీన్, ప్రశాంత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


గంభీరావుపేటలో వేడుకల్లో పాల్గొన్న నాయకులు


కోనరావుపేటలో వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

● వీర్నపల్లి : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీర్నపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాడుగుల లింబాద్రి, బండారి మహేష్, బానోత్ తిరుపతి నాయక్, బట్టు పీర్యా, మాలోత్ ప్రకాష్, శ్రీనివాస్, వెంకటేష్, తిరుపతి, భాస్కర్, మండల పదాధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● తంగళ్లపల్లి : మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షుడు కోసినేని వినయ్ జలపతి కృష్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కర్నె అరుణ్ కుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు ఇటుకల మహేందర్, మొర శ్రీనివాస్, నందగిరి నవీన్ పాల్గొన్నారు.

● వేములవాడ టౌన్ : వేములవాడ మండలంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ ఆధ్వర్యంలో నందికమాన్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించగా మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గ్రామంలో గొల్లం గంగరాజు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చింతపల్లి వెంకటేశ్వర్‌రావు, జింక అనిల్, మేర్గు లక్ష్మణ్, ఈరు బాలరాజు, జడల నర్సయ్య, పరుశురాములు, సంతోష్, బాబు, శేఖర్, రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

● చందుర్తి : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను మండల అధ్యక్షుడు మొకిలె విజేందర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య, నాయకులు పొంచెట్టి రాకేష్, పెరుక గంగారాజు, చిర్రం తిరుపతి, సిరికొండ తిరుపతి, మేడిశెట్టి శ్రీహరి, రాజు, లోకోజు సతీష్, చిలుముల హన్మయ్య, చింతకుంట సాగర్, పెరుక రంజిత్, పత్తిపాక శ్రీనివాస్, పాటి సుధాకర్, అయోధ్య పర్శరాములు, జీవన్, ముకేష్, కమలాకర్, రాజు, శ్రావణ్, శేఖర్, మర్రి రాజు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● కోనరావుపేట : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలను నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మిరియాల బాలాజీ, జిల్లా నాయకుడు గోపాడి సురేందర్‌రావు, గొట్టే రామచంద్రం, రమేష్, పరుశురాం, సురేష్‌రావు, కొమరయ్య, శ్రీనివాస్, బాలయ్య, ప్రశాంత్, జితేందర్, రెడ్డి జలందర్, శంకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల నృత్యాలు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి) : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లోని జ్ఞానదీప్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. దేశభక్తి, సినిమా పాటలపై చిన్నారుల నృత్యాలు అలరించాయి. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని మండల విద్యాశాఖ అధికారి కృష్ణ హరి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

వీరశైవ లింగాయత్ లింగ బలిజ

జిల్లా కార్యవర్గం ఏర్పాటు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 6 (ఆంధ్రజ్యోతి): వీరశైవ లింగాయత్ లింగ బలిజ రాజ న్న సిరిసిల్ల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏర్పాటు చేశామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్ పేర్కొన్నారు. అధ్యక్షుడిగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సోమ్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి, కోశాధికారులుగా భూపతి, స్వామి, నాగరాజు, చంద్రమౌళిలను ఎన్నుకు న్నారు. ఆకుల రాములు గౌరవఅధ్యక్షులుగా వ్యవహరించనున్నారు. సంఘం సభ్యుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతామని పేర్కొన్నారు. నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.